తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## శ్రీచెంగాళమ్మ ఆలయంలో చండీయాగం



సూళ్లూరుపేట, జూన్ 4 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి దేవస్థానంలో జేష్ట పౌర్ణమిని పురస్కరించుకొని మహాచండీయాగాన్ని ఆదివారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగమండపంలో ఉదయం గోమాతకు పూజలు చేసిన అనంతరం ప్రారంభమైన యాగం మధ్యాహ్నం పూర్ణాహుతితో ముగిసింది. నాయుడుపేటకు చెందిన ఓడూరు మునికృష్ణారెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## బంగారుకవచంలోనే బంగారుదేవుడు

### -ఏడాదంతా ఉత్సవర్లు దర్శనం



తిరుమల, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:

జ్యేష్టమాసంలో మూడురోజులుపాటు తిరుమల ఆలయంలో దేవదేవునికి నిర్వహించిన జ్యేష్టాభిషేకం ఆదివారం శాస్త్రోక్తంగా ముగిసింది. చివరిరోజు శ్రీదేవిభూదేవితో కలసి మయలప్పస్వామి బంగారుకవచంలో పునర్దర్శనమిచ్చారు. మళ్ళీ వచ్చే ఏడాది జ్యేష్టాభిషేకం వరకు ఏడాది పొడవునా స్వామిఅమ్మవార్లు ఈ బంగారుకవచంతో ఉంటారు. సాయంత్రం ఉత్సవమూర్తులు బంగారుకవచంలోనే ఆలయ మాఢవీధుల్లో ఊరేగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ఆలయంలో తోపులాటను నియంత్రించండి



తిరుమల, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:

ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులను ఆలయంలో లాగేస్తున్నారని, తోపులాట జరుగుతోందని దీన్ని నివారించిండని తిరుపతి నుంచి అశోక్ కోరారు. దీనివల్ల భక్తులు ఇష్టదైవాన్ని వీక్షించే అవకాశం లేకపోతోందన్నారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానమిస్తూ వేసవిలో భక్తులు విశేషంగా వస్తున్నారని, అధిక రద్దీ ఉండటంతో సర్వదర్శనానికి

### ఆన్‌లైన్ లక్కీడిప్‌లో అభిషేకం టిక్కెట్లు ఇవ్వండి "డయల్‌యువర్ ఇఒ"కు భక్తులు

30,40గంటలు సమయం వేచి ఉంటున్నారాన్నరు. కావున త్వరగా దర్శనం చేసుకుని ఇతర భక్తులకు అవకాశం ఇవ్వాలని సూచించారు. తిరుపతి నుంచి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆన్‌లైన్ లక్కీడిప్‌లో స్వామివారిఅభిషేకం టిక్కెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. దీనిపై ఇఒ స్పందిస్తూ అభిషేకం సేవా టిక్కెట్లు తిరుమలలో కరెంట్‌బుకింగ్‌లో లక్కీడిప్‌లో ఇస్తున్నామని, భక్తులు తిరుమలకు వచ్చి అదృష్టం పరీక్షించుకోవాలన్నారు. ఆదివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ వసతికల్పన భాస్కర్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి ఈ కార్యక్రమం చేపట్టారు. వేసవిసెలవుల్లో కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న అశేషసంఖ్య భక్తులకు పలురకాలూగా సేవలందించేందుకు యువత శ్రీవారిసేవకు స్వచ్ఛందంగా రావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. జులై 15వతేదీ వరకు వారాంతం శుక్ర, శని, ఆదివారాలు మూడురోజులు విఐపి బ్రేక్ దర్శనాలను ప్రొటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని, సుప్రభాత సేవ విచక్షనకోటా రద్దుచేశామన్నారు. ఎక్కువమంది సామాన్యభక్తులు ఉదయంవేళ స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారన్నారు.

నిండు పున్నమి వేళ

## గరుడ వాహనంపై శ్రీ మహావిష్ణువు

చంద్రగిరి, జూన్ 4 ప్రభాతవార్త:



తన ప్రియభక్తుడు, నిత్యవాహనమైన గరుడ వాహనంపై శ్రీ మహావిష్ణువు అలంకరణలో శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారు గరుడవాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం అలంకరణ గావించి గరుడ వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ నర్రా మునిచెంగల్రాయులు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనంబట్టు ధనశేఖర్, విజిలన్స్ విఐ ప్రతాప్, అర్చకులు నారాయణాచార్యులు, ఆంజనేయాచార్యులు, మోహన్‌నాయుడు, రాజశేఖర్, కె.ఎస్.రాజు, కె.ఎన్.భాస్కర్, అధ్యాపక సంతానకృష్ణన్, డాక్టర్ లక్ష్మిరాజేష్, పరిచారిక రమేష్, జమేధర్ జలెంధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లలమొలువు పుట్టింట్లో శ్రీచెంగాళమ్మ ముడుపు అందించిన అర్చకులు



తడ, జూన్ 4 ప్రభాతవార్త

అంగరంగ వైభవంగా జరుగుతున్న సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరి ఆలయం తిరునాళ్లలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ముడుపులు అందించే కార్యక్రమం చేపట్టారు. ఆలయానికి దగ్గరలోని తడ మండలం కొండూరు పంచాయతీ పరిధిలో ఉన్న గొల్లలమొలువులో అమ్మణ్ణి పుట్టిల్లు వేనాటి కుమారస్వామిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు మధుస్వామి తదితరులు ముడుపు అందజేశారు. ఆదివారం అమ్మణ్ణి ఆలయంలో అఖండ జ్యోతి వెలిగించిన తర్వాత నిర్వాహకులు ఈ ముడుపును గొల్లలమొలువుకు పంపించారు. ఇక్కడ ఎంతో భక్తితో ఆ ముడుపును అందుకొని పూజ గదిలోని పాలవెల్లికి కట్టుకున్నారు. అనంతరం మరో ముడుపును మన్నారుపోలూరుకు తీసుకెళుతున్నట్లు ఆలయ అర్చకులు చెప్పారు. ఈ ముడుపు అందజేయడం వల్ల వచ్చే శుక్రవారం అమ్మణ్ణి తిరునాళ్లలో భాగంగా పుట్టింటి నుంచి అత్యంత వైభవంగా సారెను తీసుకెళతారు. ఈ పుట్టింటి సారెను అమ్మణ్ణి సమక్షంలో అందజేసిన తర్వాత అసలుసిసలు బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఆదివారం నాటి కార్యక్రమంలో గొల్లలమొలువుకు చెందిన వేనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, గోపాల్‌రెడ్డి, సుమంత్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, హరిరెడ్డి, కులశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అమ్మవారి తెపోత్సవాలు

### గరుడ వాహనంపై అలమేలు మంగదర్శనం



తిరుచానూరు, జూన్ 4, ప్రభాతవార్త

తిరుచానూరులో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీపద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొల్పి సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 3.30 నుండి 5 గంటల వరకు నీరాడ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్కరిణిలో తెప్పపై అమ్మవారు ఏడు చుట్లు తిరిగి భక్తులను కటాక్షించారు. అనంతరం సర్వాలంకార శోభితరాలైన శ్రీ పద్మావతి అమ్మవారు గరుడ వాహనాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం దంపతులు, డిఎల్‌వో వీర్రాజు దంపతులు, ఏవిఎస్‌వో శైలేంద్ర బాబు, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్స్ మధు, శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, ప్రసాద్, గణేష్, అశోక్, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.




# బాబును సిఎం చేసేందుకు కలసికట్టుగా పనిచేద్దాం

### ఎస్‌సివి నాయుడు ఆత్మీయ సమావేశం



శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో జవాబుదారి తనంతో పనిచేసే, అభివృద్ధియే అజెండాగా, నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా, నిరుపేదల సంక్షేమమే పరమావధిగా పనిచేసే నాయకుడు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు కలసి కట్టుగా పనిచేద్దామని ఆదివారం మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు పిలుపు నిచ్చారు. ఆయన తెలుగుదేశం పార్టీలో చేరేందుకు తన సహచరులతో సమాలోచనల్లో భాగంగా నియోజకవర్గాల వారీగా నాయకులు, తెలుగుదేశం కుటుంబసభ్యులతో ఎస్‌సివి నాయుడు సమాలోచనలు చేస్తున్నారు. ఆదివారం ఆయన పెళ్ళకూరు మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశానికి మాజీ మంత్రి పరసా రత్నం, సూళూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం, విజయభాస్కర్‌రెడ్డిల సారధ్యంలో కార్యకర్తలు హాజరయ్యారు.

రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం తథ్యమని ఎస్‌సివి నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపిం చుకొని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పెళ్ళకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, కృష్ణయాదవ్, మాదవనాయుడు, మురళీరెడ్డి, సుధీర్‌రెడ్డి,, శివనాయుడు, నాగేందర్‌రెడ్డి, రామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పోలయ్య, చెత్తమనాయుడు, వెంకనాయుడు, దశరధనాయుడు, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు నారాయణ యాదవ్, మాజీ ఎంపిటిసి సుబ్రమణ్యం, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


















## పాతకాల్వలో ఆర్వో ప్లాంట్‌కు భూమిపూజ

-భూమిపూజలో పాల్గొన్న ఉప మండలాధ్యక్షుడు మాధవరెడ్డి

తిరుపతిరూరల్, జూన్04 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలం పాతకాల్వ గ్రామ పంచాయతీ ప్రజలకు సురక్షిత శుద్ధిచేసిన నీరు అందించటానికి ఆర్వో ప్లాంట్ నిర్మాణం చేస్తున్నట్లు తిరుపతిరూరల్ ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సహకారంతో రూ.10.60లక్షల వ్యయంతో నిర్మించే ఆర్వో ప్లాంట్‌కు ఉప మండలాధ్యక్షుడు మాధవరెడ్డి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతుందన్నారు. పాతకాల్వ ప్రజలకు ఆర్వోప్లాంట్ మూడు నెలల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, నాగభూషణం, చిరంజీవి, లీలావతి తదితరులు పాల్గొన్నారు..

## నేడు వ్యవసాయ కళాశాలలో 'వ్యవసాయ పరిశోధన-పోషకాహార భద్రత'పై జాతీయ సదస్సు

తిరుపతిరూరల్, జూన్ 4 ప్రభాతవార్త:

శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో సోమవారం నుండి రెండురోజుల పాటు 'వ్యవసాయ పరిశోధన-పోషకాహార భద్రత' అనే అంశంపై పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ పి.జి.డీన్ డాక్టర్ గుత్తా రామారావు తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వర్సిటీ ఉప కులపతి డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి పాల్గొంటారని తెలిపారు. పి.జి. గ్రాడ్యుయేట్ విద్యార్థుల జాతీయ సదస్సుకు జాతీయ స్థాయిలోని వివిధ పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాల పరిశోధక విద్యార్థులు సుమారు 500మందికిపైగా విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. జాతీయ సదస్సులో పరిశోధక విద్యార్థులు 'ఆహార భద్రత-పోషకాహారం' కొరకు వివిధ పంటల్లో నూతన రకాల రూపకల్పన, ఆధునిక సాగు పద్దతులు, పంటల ఆరోగ్య సంరక్షణలో వినూత్న మెలకువలు, వాతావరణ మార్పులపై పరిశోధన, వాతావరణ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం పెంపు, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటలో సాగులో నూతన సాంకేతికత అభివృద్ధి పశుపోషణలో మెలకువులు, రైతుల సాంకేతిక పరిజ్ఞానంఅందిపుచ్చుకోవడం తదితర సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పరిశోధనా అంశాలపై లోతైన అవగాహన కలుగుతుందని, ఆహార భద్రత, పౌష్టిక ఆహార భద్రత దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనలు మరింత ముమ్మరంగా చేపట్టడానికి వీలు కలుగుతుందన్నారు.

## దూదేకుల బిసి ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా కరమల్ల వల్లీ

-జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహబూబ్ భాషా

తిరుపతిరూరల్, జూన్04 ప్రభాతవార్త:



నూర్బష్ దూదేకుల బి.సి.ముస్లిం సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా కరమల్ల వల్లీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.పీర్ మహ్మద్ తెలిపారు. గుంటూరులో ప్రవేట్ హోటల్లో జరిగిన దూదేకుల సంక్షేమ సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కరమల్ల వల్లీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు చట్టసభలలో దూదేకులకు అవకాశం కల్పించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్త చేసారు. వెనకబడిన దూదేకులకు చట్టసభలలో అవకాశం కల్పించుటకు మద్దతుగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు నిలవాలని కోరారు. తనపై నమ్మకం, విశ్వాసం వుంచి, తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా నియమించినందుకు దూదేకుల కులస్తులకు అండగా, విశ్వాసపాత్రుడుగా సేవలు అందిస్తానని తెలిపారు.

## మల్లారెడ్డికండ్రిగలో కొనసాగుతున్న వైద్య శిబిరం

విజయపురం, జూన్ 4 ప్రభాతవార్త :



మండలంలోని మల్లారెడ్డికండ్రిగలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. మూడు రోజులుగా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తుండడంతో జ్వర బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని వైద్యాధికారి సుభాషిణి తెలిపారు. కొన్ని రోజుల పాటు వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చింతామణి, ఎఎన్ఎంలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి రైల్వే స్టేషన్ ఆఫీస్ సూపరింటెండెంట్ రామచంద్ర రాజు ఘన సన్మానం

తిరుపతి కార్పొరేషన్, జూన్ 4, ప్రభాతవార్త



తిరుపతి రైల్వే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మే 31 తారీఖున పదవీ విరమణ చేసిన చోళ రాజు రామచంద్ర రాజును పలువురు ముఖ్యులు యూనియన్ నాయకులు ఉద్యోగులు సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే శాఖలో 1988లో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందిగా నియమితులయ్యారు. కొన్ని అనివార్య కారణాల వల్ల వైద్య పరంగా అర్హత గురవ్వడంతో ఆఫీస్ సేవలకే పరిమితమయ్యాడు. హైదరాబాద్ తిరుపతి గుంతకల్ రేణిగుంట రైల్వే స్టేషన్‌లో 35 సంవత్సరాలు ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించాడు. రామచంద్ర రాజు సేవలకు గుర్తింపుగా రైల్వే వారోత్సవాల్లో చీఫ్ ఆపరేషన్ మేనేజర్ అవార్డును 2012, 2016 సంవత్సరాలలో అందించారు. తిరుపతి స్టేషన్‌లో విధులు నిర్వహణకు సంతృప్తి చెంది రైల్వే డివిజనల్ మేనేజర్ అవార్డును డిఆర్ఎం అవార్డు 2020 సంవత్సరంలో అందుకున్నారు. రిటైర్డ్ సీనియర్ డిసిఎం సుబ్బరాయుడు స్టేషన్ డైరెక్టర్ కుప్పల సత్యనారాయణ స్టేషన్ మేనేజర్ చిన్నపరెడ్డి రాష్ట్ర క్షత్రియ సంఘం అధ్యక్షులు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ బలరామరాజు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ట్రెజరర్ తులసిరామ్ సభకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## కాళంగినదిలో బోటుషికారు

సూళ్లూరుపేట, జూన్ 4 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలో జూన్ 8వ తేదీ నుంచి నిర్వహిం చనున్న శ్రీచెంగాళమ్మ తిరునాళ్లకు సంబంధించి భక్తులను ఆహ్లాదపరిచే కార్యక్రమంలో భాగంగా కాళంగి నదిలో బోటుషికారును ప్రారంభించారు. ఈ బోటుషికారును ఆదివారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించి ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డితో కలిసి బోటు ఎక్కి షికారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఆహ్లాదపరిచే కార్యక్రమంలో భాగంగా బోటుషికారును ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. భక్తులు బోటెక్కేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని షికారులో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే బోటు షికారును సజావుగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్త లు తీసుకున్నట్లు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు కర్లపూడి సురేష్‌బాబు, ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, పెమ్మారెడ్డి త్రిలోక్‌చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరకం దీవిలో రథోత్సవం ఏర్పాట్లు

తడ, జూన్ 4 ప్రభాతవార్త

తడ మండలం ఇరకం దీవిలో అత్యంత వైభవంగా జరుగుతున్న పొన్నియమ్మన్ ఆలయ రథోత్సవ కార్యక్రమాలకు ముందు ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపెద్దల సమక్షంలో యల్లమ్మ, పోలేరమ్మ, పొన్నియమ్మలకు పూజలు చేశారు. పొన్నియమ్మన్ రథోత్సవానికి మరో రెండురోజులు సమయం ఉన్నప్పటికీ ముందుగానే భారీ ఎత్తున ఇరకం దీవిలో బాణాసంచా వేడుకలు జరుపుతున్నారు. ఈ బాణాసంచా శబ్దాలు పులికాట్ సరస్సు సమీపంలోని గ్రామాల దాకా వినిపిస్తున్నాయి. సహజంగానే ఇరకందీవి ప్రజలు అమ్మవార్లను, దేవుళ్లను ఎక్కువగా నమ్ముకుంటారు. అదేవిధంగా ఈ పొన్నియమ్మ ఉత్సవాలు కూడా వారికి ఎంతో ఇష్టమైనవిగా గ్రామపెద్దలు పేర్కొన్నారు.

## జ్వర బాధితులను పరామర్శించిన భానుప్రకాష్

విజయపురం, జూన్ 4 ప్రభాతవార్త :



మండలంలోని మల్లారెడ్డికండ్రిగలో జ్వరంలో బాధపడే వారిని ఆదివారం నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ పరామర్శించారు. ప్రభుత్వం అందరికీ మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పారిశుధ్య చర్యలు నిర్వహించడంతో పాటు ప్రతి ఒక్కరికీ వైద్య చికిత్సలు చేయాలన్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడి రోగుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని శ్రీహరిపురంలో గ్రామ దేవత తిరునాళ్లలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, నాయకులు పురుషోత్తం, దశరధరాజు, కాశిరెడ్డి, నాథముని తదితరులు పాల్గొన్నారు.

## పిసి రాయల్‌కు అభినందనలు సత్కారం

తిరుపతి కలెక్టరేట్, జూన్ 4, ప్రభాతవార్త



సమాజ సేవారంగంలో ముందడుగు వేస్తున్న డా. పిసి రాయల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దిశా రూరల్ డెవల ప్మెంట్ పంచాయితీ రాజ్ సభ్యులుగా నియమితులైన సందర్భంగా రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి సత్కరించి అభినందించారు. తిరుపతిలోని కళాసంస్థలు, ఎం. వేణుగోపాల్ రెడ్డి, వైఎస్ బాబు, బి. మదుసూదన్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, విజయ, కేశవరెడ్డి, కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, కెఎన్ రాజా, కళాకారులు పాల్గొన్నారు.

## నేను ఎప్పటికీ మీ వాడినే

రేణిగుంట, జూన్ 4 ప్రభాతవార్త:



నేను ఎప్పటికి మీ వాడినేనని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి శ్రీ కట్ట పుట్టాలమ్మకు తారకరామానగర్ వైసీపీ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్ఆర్) ఆదివారం మరో జాతరను తలపించేలా మొక్కు లు చెల్లించుకున్నారు. అమ్మవారికి పొంగళ్ల సమర్పించిన అనంతరం ముఖ్య అతిథి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా 2000 మందికి అన్నదానం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం ఏ పని చేయడానికి అయినా సిద్ధమన్నారు. కార్యక్రమంలో హై కోర్టు అడ్వకేట్ పేరూరు మునిరెడ్డి, వైసీపీ సీనియర్ నేత నెమలి పార్థసారధి, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నాగేషం, వినయ రాయల్, తూకివాకం సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, ప్రజలు పాల్గొన్నారు.

## సుధాకర్‌కు పలువురి కన్నీటి వీడ్కోలు

శ్రీకాళహస్తి,జూన్ 4 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కార్యకర్త, శ్రీకాళహస్తి పాలసరఫరా సంఘం మేనేజర్ గరికపాటి సుధాకర్‌బాబుకు పలువురు నివాళులర్పించారు. ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుపరిచయస్థుడైన సుదాకర్ గుండెపోటుతో మృతి చెందారు.ఆయన అంతిమయాత్ర ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఓ మంచి మిత్రుని కోల్పోయామని అన్నారు. అందరితో కలగొలుపుగా ఉండే సుధాకర్ చిన్నపాటి వ్యాపారం నిర్వహించుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఈ నేపధ్యంలో సంతాపం తెలిపిన వారిలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్,మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ ప్రవీణ్,మాజీ పాలసరఫరా సంఘం చైర్మెన్ రావిళ్ళమునిరాజానాయుడు తదితరులు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఈటిసిలో రాష్ట్ర గ్రామీణాభివృద్ది అధికారుల ఆత్మీయ సమావేశం

-40ఏళ్ళ తర్వాత కలుసుకున్న మిత్రులు

శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని కాసాగార్డెన్ వద్ద ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామాభివృద్ధి అధికారులు ఆత్మీయ సమావేశం 1983-85 సంవత్సరం పూర్వశిక్షణ గ్రామాభివృద్ధి అధికారుల సమావేశం 40ఏళ్ళ తర్వాత ఆత్మీయ సమావేశానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి పూర్వశిక్షణ పొందిన సుమారు 30మంది వరకు హజయ్యారు. కార్యక్రమంలో ఆత్మీయ పలకరింపులు, పరిచయాలు చేసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిత్తూరు, నెల్లూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల సభ్యులు హాజరయ్యారు. తొలుత గ్రామాభివృద్ది అధికారుల గా నియమించబడి అనంతరం పదోన్నతి ద్వారా మండల అభివృద్ధి అధికారులగా మరియు వ్యవసాయ అధికారులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. కార్యక్రమంలో సభ్యులందరు శిక్షణ మరియు ఉద్యోగంలో తమ అనుభవాలను వివరించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ సుమారు 40ఏళ్ళ తర్వాత కలుసుకోవడంతో అందరిలో ఆనందోత్సాహం నెలకొంది.

## రైతు ప్రభుత్వం ఒక్క తెలుగుదేశంపార్టీనే

శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త



రైతు ప్రభుత్వం, వారిని ఆదుకునే ప్రభుత్వం ఒక్క తెలుగుదేశంపార్టీనే అని తెదేపా రాష్ట్ర కార్యదర్శులు గాలిచలపతినాయుడు, రెడ్డివారిగురవారెడ్డి, దశరధాచారిలు అన్నారు. నియోజకర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ఏరువాక పౌర్ణమి నాటికి రైతులకు పనిముట్లు, విత్తనాలు, ఎరువులు అన్ని అందించే వారని అయితే వైకాపా ప్రభుత్వం నేడు అన్నదాతలకు ఒక్క పనిముట్లు కూడా సబ్సిడీలో అందించలేదని నేడు అన్నదాతలు సాయం లేక అల్లాడుతున్నారన్నారు. ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు బాగుండాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌చెంచయ్యనాయుడు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రాహుకేతు మండపాల ఆకస్మిక తనిఖీలు

శ్రీకాళహస్తి,జూన్ 4 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజల్లో భాగంగా ఆదివారం రద్దీ అధికంగా ఉంటుంది.ఈ నేపథ్యంలో దళారుల ఇష్టారాజ్యంగా మారుతుంది. ఎవరికి వారు ఇష్టారాజ్యంగా వసూళ్ల చేసుకుంటు న్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజా మండపాన్ని తనిఖీ చేసారు. భక్తులు పూజలను సంతృప్తిగా చేయాలని సూచించారు.పూజలు జరిపించుకునే భక్తులు దర్శనానికి వెళ్లెందుకు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఆలయంలో రద్దీని నియంత్రిస్తూ దళారీలను నియంత్రించేందుకు స్వీయ పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు.రాహుకాల సమయంలో మహాద్వారం వద్ద ఆయనే స్వయంగా పర్యవేక్షించారు. దళారుల ఆట కట్టించారు.ఆయనతోపాటు ఎస్‌పిఎఫ్ సిబ్బంది,సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ క్యాన్సర్ సర్వైవల్ డే

తిరుపతి నగరం, జూన్ 4, ప్రభాతవార్త



క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందని, క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతక మైనదికాదని ప్రజలు గుర్తించాల న్నారు. వ్యాధి లక్షణాలను మొదటిలోనే గుర్తించినట్లయితే ఎలాంటి సమస్యలు ఉండవని రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పేర్కొన్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ వ్యాధి నుండి కోలుకున్న వారి దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని రష్ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి యేటా జూన్ 4వ తేదిన ఇంటర్నేషనల్ క్యాన్సర్ సర్వైవల్ డేని జరుపుకుంటామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి అన్నది ప్రాణాంతకమైంది కాదని ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. 45 ఏళ్ళ పై బడిన వారు విధిగా ట్యూమర్ టెస్టులను జరుపుకుని క్యాన్సర్ లక్షణాలను నిర్ధారించుకోవాలని కోరారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తించి చికిత్స అందించినట్లయితే సులభంగా క్యాన్సర్ వ్యాధి నిర్మూలించవచ్చునని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లో వస్తున్న మార్పులకు కారణంగా క్యాన్సర్ వ్యాధి వస్తుందని అన్నారు. పోగాకువాడకం వలన రోజు 3750 మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లీలావతి, డాక్టర్ బాబు, స్టాఫ్ నర్స్ నాగ వేణి, దుర్గా స్వరూప, భారతీయ, లక్ష్మి, పూజిత, నిత్య తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా వైశ్య యూత్ పరిషత్ రాష్ట్ర శాఖ తిరుపతిలో ప్రారంభం

తిరుపతి నగరం, జూన్ 4, ప్రభాతవార్త



ఐదు రాష్ట్రాల్లోని వైశ్యులలో చైతన్యం కలిగించే లక్ష్యంతో పుట్టిన సౌత్ ఇండియా వైశ్య యూత్ పరిషద్ కార్యాలయాల ప్రారంభం ఐదు రాష్ట్రాలలో ఒకే సమయంలో వైభవంగా నిర్వహించారు. అదే విధంగా ఆంధ్రరాష్ట్ర కార్యాలయంను తిరుపతి శాంతి నగర్‌లోని గొనివాస్ నందు అట్టహాసంగా ప్రారంభించారు. టిటిడి బోర్డు సభ్యులు మురంశెట్టి రాములు ఫౌండర్ చైర్మన్‌గా ప్రారంభం అయిన ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులుగా రాచపల్లి బాలాజీ, కార్యదర్శిగా పెడబల్లె వికాస్, కోశాధికారిగా పుట్టా శివ ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ ఈ సంస్థను ముందుకు ముందు తీసుకెళ్లే దానిలో భాగంగా సప్త సూత్ర పథకంను అవలంభింప చేస్తామన్నారు. అంతేకాక వైశ్యులలో రాజకీయ చైతన్యం తీసుకుని రావడం, సనాతన ధర్మాలను కాపాడటం, గోసేవ మొదలయిన ముఖ్య అంశాలతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యాలయంలో కర్ణాటక శాఖ కార్యదర్శి సుబ్బలక్ష్మి, ప్రసన్న, కార్తీక్, ఈశ్వర్, రాజు, మనోహర్, రాజేష్, తెలంగాణ, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేడు కలెక్టరేట్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం

తిరుపతి కలెక్టరేట్, జూన్ 4, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో జూన్ 5వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి స్పందన కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. అదే విధంగా జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలల్లోను స్పందన కార్యక్రమం జూన్ 5వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

1965-1966 హెచ్ఎస్అండ్ఎంపిఎస్ బ్యాచ్

ఆత్మీయ పలకరింపులు .. ఆలింగనాలు

చంద్రగిరి, జూన్ 4 ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 1965-1966 హైయ్యర్ సెకండరీ అండ్ మల్టీపర్పస్ స్కూల్ లివింగ్ సర్టిఫికెట్ (హెచ్ఎస్అండ్ఎంపిఎస్) బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మేళనం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థి లంకెళ్ళ శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కలయిక దాదాపు 58 ఏళ్ళ తరువాత క్లాస్ మేట్స్ ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలతో అట్టహాసంగా జరిగింది. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం, కుటుంబ విషయాలను, పిల్లల సమాచారాలను పంచుకున్నారు. తమకు విద్య నేర్పిన పాఠశాల అభివృద్ధికి సహకరించాలని తీర్మానించారు. 7 పదుల వయస్సులో పాఠశాల విద్యార్థుల వలే అత్యంత చనువుగా మాట్లాడుకోవడం వారిలోని హృదయ పరిమళాన్ని తెలియజేసింది. త్వరలోనే మరోమారు సమావేశమై మన స్కూల్లో కలుద్దామంటూ నిర్ణయించుకున్నారు.

## భీకరపోరులో "ధుర్యోధ వధ"

వైభవంగా ద్రౌపదీ అమ్మవారి అగ్నిగుంధ ప్రవేశం

జక్కదొనలో ముగిసిన మహాభారత ఉత్సవాలు

వెదురుకుప్పం, జూన్ 4 ప్రభాతవార్త:

భీమసేనుడు, ధుర్యోధనుడు మధ్య సాగిన భీకరపోరులో ధుర్యోధనుడు తనువుచాలించాడు. మండల పరిధిలోని జక్కదొనలో శ్రీకృష్ణ ద్రౌపది సమేత ధర్మరాజుల వారి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి ఆధ్వర్యంలో గత పది రోజులుగా మహాభారత ఉత్సవాలు వైభంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం దుర్యోధన వధ, రాత్రి ద్రౌపది అమ్మవారి అగ్నిగుంధ ప్రవేశంతో మహాభారత ఉత్సవాలను అంగర ంగ వైభవంగా ముగించారు. ధుర్యోధన వధ కొరకు భారీ ప్రతిమ రూపొందించారు. ప్రతిమ వద్ద భీముడు, ధుర్యోధనుడు పాత్రధారులు సాగించిన యుద్ధ ఘట్టం ఆహుతులను అబ్బురపరచింది. రాత్రి వందలాధి మంది భక్తులు ఉపవాసదీక్షలతో ద్రౌపధి అమ్మవారితో కలసి అగ్నిగుంధ ప్రవేశం గావించి మ్రొక్కులు తీర్చుకున్నారు. మహాభారత ఉత్సవాలలో ధుర్యోధన వధను పురస్కరించుకుని జక్కదొన యూత్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఆలయం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం జరిపించారు. ఆలయ ధర్మకర్త భీమినేని మాదవనాయుడు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఉత్సవాలలో జక్కదొన పరిసర 14 గ్రామాలత సహా ఎక్కడెక్కడో ఉపాధి కోసం వెళ్ళిన ఇక్కడి వారంతా తిరిగి సొంతూరు చేరుకుని ఉత్సవాలను తిలకించారు.

## కుంభాభిషేక మహోత్సవంలో మబ్బు దేవనారాయణ రెడ్డి

వెదురుకుప్పం, జూన్ 4 ప్రభాతవార్త:



మండల పరిధిలోని బండకింద ఇండ్లు గ్రామంలో ఆదివారం జరిగిన గుర్రప్ప స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో టిడిపి నియోజకవర్గ పరిశీలుడు మబ్బు దేవనారాయణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. ఇందులో భాగంగా టిడిపి మండల అధ్యక్షుడు కె.లోకనాధరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరశింహ యాదవ్ ఆధ్వర్యంలో ఆయనను సాదర స్వాగతం పలికారు. ఆలయం వద్దకు చేరుకున్న వీరికి అర్చకులు స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి మునిచంద్రారెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, జక్కదొన మాజీ సర్పంచ్ పులికంటి చంద్రశేఖర్ రెడ్డి (బాబురెడ్డి), వెంకటాద్రి నాయుడు, మొగులయ్య, దేరంగుల జయచంద్ర, కుమార్, శంకర్, రామకృష్ణ, యురాజు, బత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ గెలుపే లక్ష్యం..!

టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి

వెదురుకుప్పం, జూన్ 4 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన డాక్టర్ థామస్ గెలపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోహన్ మురళి అన్నారు. ఆదివారం చెనుగారిపల్లిలోని కారకమాని గంగమ్మను దర్శించుకున్న పార్టీ నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబు నాయకత్వంలో డాక్టర్ థామస్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎంఎల్ఏగా అఖండ మెజారిటీ గెలిపించడమే మనందరి లక్ష్యమన్నారు.నాయకులు గురుశాల కిషన్‌చందు, గాలి బాబు నాయుడు, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి,నాథమునినాయుడు,రమేష్‌రెడ్డి, పోటుగారి గంగయ్య, వరప్రసాద్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యం చంద్రబాబుకే సాధ్యం - గాలి భానుప్రకాష్

వడమాలపేట, జూన్ 4 ప్రభాతవార్త:



రైతులు బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్‌పేర్కొన్నారు. ఆదివారం వడమాలపేట మండలంలోని పాదిరేడులో ఆయన రైతులతో కలసి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఏరువాక కార్యక్రమంలో రైతుల బాధలను అర్థం చేసుకుని ప్రతి ఏటా రైతుకు రూ.20 వేలు నగదు ప్రకటించడం, కష్టాల్లో కూరుకున్న రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికే అని తెలిపారు. లోకేష్‌రాయలసీమలో విస్తృతంగా పాదయాత్ర చేసి రైతుల కష్టాలను విని వారిని ఆదుకోవడానికి ఈ ఆర్థిక సాయాన్ని ప్రకటించినట్లు గుర్తు చేశారు. చెరకు, వేరుశన, మామిడి రైతుల కష్టాలను గుర్తించి ఆదే విషయాన్ని చంద్రన్న చెప్పడంతో ఆయన మేనిఫెస్టోలోరైతులను ఆదుకోవడానికి రూ.20 వేలు ప్రకటించారన్నారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయులునాయుడు, దాముయాదవ్,హేమాద్రినాయుడు,వెంకటయ్య,చంద్రశేఖర్,అంజయ్య, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన అంకమ్మ తిరుణాళ్ళ

పుత్తూరురూరల్, జూన్ 4 ప్రభాతవార్త:



పుత్తూరు మండల పరిధిలోని ఉత్తరపు కండ్రిగ గ్రామంలో వెలసిన గ్రామదేవత అంకాళపరమేశ్వరి తిరుణాళ్ల ఆదివారం అగ్నిగుండ ప్రవేశంతో ముగిసింది.మూడు రోజుల పాటు ఈ తిరుణాళ్ల వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయంలోని మూలవర్లకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఆలయ ఆవరణలో మహిళలు పొంగళ్ల పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం చేసే భక్తులు చేతికి కంకణాలు కట్టుకుని వేపాకు తోరణాలు చేత పట్టుకుని ఏడు బావుల్లో స్నానం మాచరించి పశుపు బట్టలు ధరించి అగ్నిగుండ ప్రవేశానికి హాజరయ్యారు. ముందుగా అమ్మవారిని అగ్నిగుండ ప్రవేశలో ప్రదక్షణం కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అగ్నిగుండ ప్రవేశంలో ముందుగా నిమ్మపండు పూల చెండు అగ్నిగుండంలో వేసి అమ్మవారికి ఒడిబాల కట్టి గరికతో అగ్నిగుండంలో ప్రవేశించారు. అనంతరం భక్తులు అగ్నిగుండ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరించి డప్పు వాయిద్యాల నడుమపురవీధుల్లో ఊరేగించారు. గ్రామ ప్రజలే కాకుండా చుట్టు పక్కల గ్రామాలనుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కొల్లాపురమ్మకు ప్రత్యేక అభిషేకాలు**

పుత్తూరు మున్సిపల్ పరిధిలోని కందిమగలగుంట గ్రామంలో వెలసిన గ్రామదేవత కొల్లాపూరమ్మ తిరుణాళ్ల వైభవంగానిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయాన్ని విద్యుత్, వేపాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు.

## కోదండన్ కుటుంబాన్ని పరామర్శించిన గాలి భానుప్రకాష్

నగరి, జూన్ 4 ప్రభాతవార్త:



మండల పరిధిలోని బుగ్గ అగ్రహారంలోని కోదండన్ టీడీపీ కార్యకర్త విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఆయన ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తిరిగి ఇంటికి చేరుకోవడంతో ఆయనను నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పరామర్శించారు. ఆయనతో పాటు నాయకులు బాలాజీ, వేణు, తదితరులు ఉన్నారు.

## క్రీడలు చెడు వ్యసనాలను దూరం చేస్తాయి

రేణిగుంట, జూన్ 4 ప్రభాతవార్త:

విద్యార్థులు వేసవి సెలవులు వృథా కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఉద్దేశంతో రేణిగుంట మండలం జీవాగ్రం పీఎం హైస్కూలు క్రీడా మైదానంలో నిర్వహించిన ఉచిత ఫుట్‌బాల్ 14 క్యాంపు ఆదివారం ముగిసింది. గత నెల 12వ తేదీ నుంచి ఈ నెల 4 తేదీ వరకు విద్యార్థులకు ఫుట్‌బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చారు. అటహాసంగా ముగింపు కార్యక్రమం నిర్వహించి వక్తలు క్రీడల యొక్క ప్రాముఖ్యత వివరించారు. ముఖ్య అతిథులుగా పీసీసీ చైర్మన్ దివాకర్, పాస్టర్ లూథర్ బాబు, ఏసునాథం, డేవిడ్ రాజ్ కుమార్, క్రీడాకారులకు ఎన్నో విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్లు సుధాకర్, దీన దయాకర్, సతీష్ బాబు, శ్రీపతి, నవీన్, నిఖిల్ సన్నీ, వినయ్, రెనో, యశ్వంత్, బన్నీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మణ్ణి సన్నిధిలో అఖండ జ్యోతి

సూళ్లూరుపేట, జూన్ 4 ప్రభాతవార్త



శ్రీచెంగాళమ్మ తిరునాళ్లలో భాగంగా అఖండజ్యోతి వెలిగించే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారంచుట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలోని పరివార దేవతలకు అఖండ జ్యోతిని చూపించి చెంగాళమ్మ పాదాల చెంత హారతులిచ్చారు. అనంతరం అమ్మణ్ణి మూలవిరాట్‌కు ఎడమవైపున అఖండ జ్యోతిని వెలిగించారు. ఆలయ వంశ పారంపర్య పూజారులు ఈ జ్యోతిని వెలిగించారు. ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సునీత, ఎంఎం పద్మజ, కె.నాగమణి, పి.మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై శ్రీనివాసుని విహారం





వడమాలపేట, జూన్ 4 ప్రభాతవార్త:

బ్రహ్మోత్సవాల్లో తనకు అత్యంత ప్రీతి పాత్రమైన గరుడ వాహనంపై విహరించిన శ్రీనివాసుని భక్తులు తనివి తీరా తిలకించి పులకించారు. అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి గరుడ వాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 8 గంటలకు స్వామివారు మోహినీరూపంలో అలంకృతుడై పల్లకిలో కొలువుదీరి మాడ వీధుల్లో విహరించారు. దేవదానవులకు అమృతం పంచిపెట్టేందుకు శ్రీమహా విష్ణువు మోహినీ రూపంలో అవతరించారు. భక్తజన వల్లభుడైన శ్రీవారు మోహినీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గరుడసేవ సందర్భంగా తిరుమల నుంచి లక్ష్మీకాసుల హారాన్ని ప్రత్యేకంగా తీసుకొచ్చిన అధికారులు గ్రామంలో ఊరేగించారు. రాత్రి 7.30 గంటలకు మలయప్ప సర్వాలంకార భూషితుడై, సర్వంగా సుందరంగా అలంకరించిన గరుడ వాహనాన్ని అధిరోహించారు. భక్తులు గోవిందనామ స్మరణల మధ్య ముందుకు సాగారు. ఈ కార్యక్రమాల్లో టీటీడీ ఈవో గోవిందరాజన్, ఏఈవో ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్‌శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్య కుమారాచార్యులు, రమణాచార్యులు, వేదపండితులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణవనంలో గరుడవాహనంపై శ్రీనివాసుని సాక్షాత్కారం





నారాయణవనం, జూన్ 4 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా నారాయణవనం పుణ్యక్షేత్రంలో వెలసిన పద్మావతీదేవి సమేత కల్యాణ వే ంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి కల్యాణ వేంకటేశ్వరుడు ఐదవరోజు ఆదివారం ఉదయం మోహిని అవతారంలో పల్లకీసేవలో శ్రీవారు నగరవీధుల్లో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రాత్రి 9గంటలకు కల్యాణ వేంకటేశ్వరున్ని గరుడ పక్షీపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌టెండెంట్ ఏకాంబరం, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, పుత్తూరు డిఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో పుత్తూరు అర్బన్ సిఐ లక్ష్మీనారాయణ, పిచ్చాటూరు, కెవిబిపురం ఎస్ఐలు శ్రీకాంత్‌రెడ్డి, సునీల్‌కుమార్, ఎఎస్ఐలు జయరాంనాయక్, శ్రీనివాసులు, ఆశీర్వాధం, టిటిడి విజిలెన్స్ సిబ్బంది, ఆర్జితంఇన్స్‌పెక్టర్ భరత్, సివిల్ ఇంజనీర్ గురుప్రసాద్, నారాయణవనం సర్పంచ్ కెజి శారదమ్మ గణేషన్, వివిధ శాఖలకు చెందిన టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ళలో అన్నదాతలకు తీవ్ర సంక్షోభమే

### లాభసాటి వ్యవసాయం చంద్రబాబుతోనే సాధ్యం
### ఏరువాకపౌర్ణమిన చంద్రబాబు చిత్రపటానికి ధాన్యాభిషేకం

తిరుపతి, జూన్ 4ప్రభాతవార్త:



నాలుగుసంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, రైతులు పండించినపంటలకు గిట్టుబాటు ధరలు లేవని, రైతు భరోసా పంట నష్టపరిహారం సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోలువంటివి బూటకంగా మారాయని టిడిపి నేతలు విరుచుకుపడ్డారు. రైతులకు మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడుబిగుస్తున్నారని మండిపడ్డారు. 3వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి, 4వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామంటూ జగన్ రైతులను మోసం చేశారన్నారు. ఆర్‌బికెల పేరుతో ఆర్భాటమే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. చంద్రబాబు పాలనలో రైతులకు అన్నీ మంచిజరిగాయన్నారు. ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని ఆదివారం ఉదయం తిరుపతి రూరల్ తిమ్మినాయుడుపాళ్యం సమీపంలోని పొలాల వద్దకు తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, వి.సురేంద్రకుమార్, సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, ఆర్‌సి మునికృష్ణ, ఊకా విజయకుమార్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆనంద్‌గౌడ్, బుల్లెట్‌రమణ, దంపూరిభాస్కర్, డాక్టర్‌కోడూరుబాలసుబ్రమణ్యం, కుమారమ్మ, మస్తాన్‌నాయుడు, వట్టికుంట చినబాబు, మహేశ్‌యాదవ్, మునిశేఖర్‌రాయల్ తదితరులు పాల్గొని చంద్రబాబు చిత్రపటానికి ధాన్యంతో అభిషేకం చేశారు.

## కోలాహలంగా వైయస్సార్ క్రికెట్ టోర్ని

### -విజేతలకు ట్రోఫీలు బహుకరించిన టిటిడి ఈవో ధర్మారెడ్డి



తిరుపతిరూరల్, జూన్ 4 ప్రభాతవార్త:

తుమ్మలగుంట గ్రౌండ్‌లో వైయస్సార్ గ్రామీణ టోర్నమెంట్ కోలాహలంగా జరుగుతున్న విషయం తెల్సిందే. క్రికెట్ టోర్నమెంట్ చివరి అంకానికి చేరుకుంది. ఆదివారం జరిగిన టోర్నిలో విన్నర్‌గా పాకాల మండలం, ఇరంగారిపల్లి నిల్వగా, రన్నర్‌గా పాకాల జట్టు నిలిచింది. విజేతలకు టిటిడి చైర్మెన్ ధర్మారెడ్డి చేతుల మీదగా ట్రోఫీలతో పాటు, రూ.2.50లక్షల నగదు బహుమతులు అందజేసారు.

**కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో ఆదివారం సత్యనారాయణవ్రతంను శాస్త్రసోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు.**



## కాణిపాకంలో ఉత్సవ రోజుల్ని తలపిస్తున్న భక్తుల రద్దీ

కాణిపాకం, జూన్ 3 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం ఆదివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శనివారం భక్తుల రద్దీ తీవ్రస్థాయిలో వుండగా సుమారు 25 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోగా, ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడం పాఠశాల లకు వేసవి సెలవులు మరో వారం రోజుల్లో ముగియనుండడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు, పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావ డంతో ఆలయంలో తీవ్రస్థాయి లో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి
































